జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి



గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు : 10

## పాలన గాలికొదిలి... గాలి మోటార్ల లో తిరుగుతున్న సీఎం...!



6

### రాష్ట్రాన్ని దోచుకుతింటున్న

# రేవంత్ రెడ్డి అనుచరులు



తెలంగాణ సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర దోపిడీదారులకు దోచి పెడుతున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చిపోయారు.

- సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర దోపిడీధారులు
- సమయం వచ్చినప్పుడు సీఎం బండారం బయటపెడతా
- మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చిపోయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

2లో

## ప్రపంచ స్థాయి టెక్నాలజీ కేంద్రంగా హైదరాబాద్ : జయేష్ రంజన్

9

## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఈనెల 13 నాటికి నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

వార్త 2లో



## నాణ్యమైన విద్యను అందించాలి



వార్త 2లో

విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలి :జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.అదేవిధంగా బుధవారం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక తనిఖీ చేశారు . అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ వంటగదిని, స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.



2

## రిజిస్టర్ల తనిఖీ

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# రాష్ట్రాన్ని దోచుకు తింటున్న రేవంత్ రెడ్డి అనుచరులు

### సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర దోపిడీదారులు

### సమయం వచ్చినప్పుడు సీఎం బండారం బయటపెడతా

### మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చిపోయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)**

తెలంగాణ సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర దోపిడీదారులకు దోచి పెడుతున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, దోపిడీదారులు ఉన్నారని వారంతా రాష్ట్రాన్ని అన్ని వైపుల నుంచి దోచుకు తింటున్నారని ధ్వజమె త్తారు. సమయం వచ్చినప్పుడు వారి బండారం బయటపెడతానని తీవ్రంగా హెచ్చరించారు. గత వారం 10 రోజులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పరోక్షంగా ప్రత్యక్షంగా విరుచుకుపడుతున్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల పర్యటనలో ముఖ్యమంత్రి పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అవసరమైతే మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ఉప ఎన్నికలు తెస్తానని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదవి ఆయనకే నిధులు ఆయనకేనా అంటూ ధ్వజమెత్తారు. బుధవారం తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అనుచరుల ద్వారా కాంట్రాక్టులు, ప్రాజెక్టులు ,ఇసుక, మైనింగ్, భూ దోపిడీలకు పాల్పడుతున్నాడని తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. తనకు మంత్రి పదవి రావడం లేదని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారణమని భావిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొన్ని రోజులుగా ముఖ్యమంత్రి పై పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆరోపణలకు దిగుతున్నారు. ఆయన చేసే పనులపై, మాటలపై వ్యతిరేకంగా స్పందిస్తూ రాష్ట్ర రాజకీయాలలో సంచలనంగా నిలుస్తున్నారు.

### ఓవైపు బీసీ రిజర్వేషన్ల పోరాటం.. మరోవైపు రాజగోపాల్ రెడ్డి ఆరోపణల పర్వం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ తో ఢిల్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో గత రెండు రోజులుగా జంతర్ మంతర్లో ధర్నా చేస్తున్నారు. ఈ ధర్మాకు ఇండియా కూటమి ఎంపీలంతా వచ్చే సంఘీభావం తెలుపుతున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలో పాల్గొంటూ బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ సమయంలో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రాలేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంతా ఒకవైపు ఉండగా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోవైపు నిలుస్తూ సొంత ప్రభుత్వం పైనే ఆరోపణలు గుప్పిస్తు సంచలనం రేపు తున్నారు. కేవలం మంత్రి పదవి రాలేదని కోపంతోనే రాజగోపాల్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దిగుతున్నాడని ప్రతిపక్ష పార్టీలు ప్రజలు గుసగుసలాడుతుండడం విశేషం.

# రిజిస్టర్ల తనిఖీ

### ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె మాన్యం చెల్క పట్టణ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి,ఏ ఎన్ సి, మందుల స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అలాగే టెస్టులు, ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆయా చికిత్సలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల జబ్బులు, చికిత్స, రెఫరల్ వివరాలు అడిగారు. అనంతరం పక్కనే నిర్మిస్తున్న మాన్యం చెల్క యు పి హెచ్ సి నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి భవన నిర్మాణం పనులు పూర్తయినందున ఇతర పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పుర కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, ఇతరులు ఉన్నారు.




# విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి

**నిడమనూరు, ఆగస్టు 06(ప్రజాజ్యోతి):**

విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలి ఃజిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.అదేవిధంగా బుధవారం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక తనిఖీ చేశారు . అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ వంటగదిని, స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల సివిల్ వార్క్స త్వరగా



మొదలు పెట్టాలని ఆదేశించారు.అదేవిధంగా ఖన్ అకాడమి క్లాసులను పరిశీలించారు.అదేవిధంగా సైన్స్అండ్ మ్యాథ్స్ ఆన్లైన్ క్లాసులు నిర్వహించాలన్నారు.విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలని స్టాప్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆదేశించారు. విద్యతోపాటుగా సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రుచికరమైన భోజనాలు అందించాలని మెనూ పాటించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ వో పద్మారాణి , పాఠశాల సిబ్బంది ,పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఆగస్టు 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఈనెల 13 నాటికి నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని, ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. “మన ఇసుక మన వాహనం” ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు. ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు. వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని, భూభారతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పరిమితిని మించి వైద్యం చేయరాదు

### -మునగాల ప్రాథమిక వైద్యాధికారి రవీందర్

**మునగాల ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలంలోని ఆర్ఎంపీలతో బుధవారం మునగాల ప్రాథమిక వైద్యాధికారి రవీందర్ సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు పరిమితిని వైద్యం చేసి ఇబ్బందులకు గురి కావద్దని ఏదైనా ఇబ్బందిగా ఉంటే ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్ళమని చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.



# మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తయ్యేది ఎప్పుడో



## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నిడమనూరు, ఆగష్టు 06 (ప్రజాజ్యోతి):**

నిడమనూరులోని నల్లచవుట చెరువు పై గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని, గత తొమ్మిది సంవత్సరాలుగా పనులు కొనసాగిస్తూ, నిడమనూరు ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని, మినీ ట్యాంక్ బండ్ ఎప్పుడు పూర్తి చేస్తారో ప్రజలకు చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చెరువును సందర్శించి గతంలో గడిచిపోయిన పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 2016 సంవత్సరంలో ఆరున్నర కోట్ల బడ్జెట్ తో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి పూనుకొని 9 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి పూర్తి చేయలేకపోయిందని అన్నారు. గత ప్రభుత్వ ఆర్భాటంగా మినీ ట్యాంక్ బండ్లకు ఆదేశాలు జారీ చేసి, టెండర్లను పిలిచి తను ప్రారంభించినప్పటికీ ఏండ్లకేన్లు కాలయాపన చేస్తూ పనులను సాగించారని, సదర్ కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం కారణంగా పనులు మధ్యలోనే ఆపేశారని, చేసిన పనులు కూడా నాశరకంగా, అసంపూర్తిగా ఉన్నాయని వారన్నారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ఏళ్ళు గడుస్తున్నా కూడా పూర్తి కాకపోవడంతో నిడమనూరు ప్రజలు నిరాశతో ఉన్నారని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని మిగిలిపోయిన పనులను తిరిగి తిరిగి ప్రారంభించి పూర్తి చేసి ప్రజల కలలు సహకారం చేయాలని అందుకు ప్రస్తుత ప్రభుత్వం రావాల్సిన నిధులను మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, కత్తిలింగారెడ్డి,దుబ్బ రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, మలికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, వింజమూరు పుల్లయ్య కోదండ చరణ్ రాజ్, బొడ్డు లింగ య్య, బొచ్చ యేసు,తదితరులు పాల్గొన్నారు





# త్యాగాల స్ఫూర్తి కి దర్శనం స్థూపాలు

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నిడమానూరు, ఆగష్టు 06(ప్రజాజ్యోతి):**

ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అమరుల త్యాగాల స్ఫూర్తికి నిదర్శనం ఎర్రని స్తూపాలు అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం నిడమనూరులో సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు, సీఐటీయూ జిల్లా నాయకులు గోగుల వెంకన్న 5వ వర్ధంతి సందర్భంగా స్తూపం ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతు భవన నిర్మాణ కార్మిక సంఘంలో పనిచేస్తూ క్రమంగా పార్టీ కార్యక్రమాలకు ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీతో అనుబంధం పెంచుకొని అనేక ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి మండల కమిటీ సభ్యులుగా పని చేశారని ఆయన లేని లోటు నిడమనూరు మండలం కార్మిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. కార్మికుల పట్ల, కార్మిక సమస్యల పట్ల, మంచి అవగాహన కలిగి కార్మికులకు రావాల్సిన హక్కుల సాధన కోసం నిరంతరం తపన పడేవాడని అతని ఆశయ సాధన కోసం, మండలంలో పార్టీ సభ్యులు కార్మిక సంఘాల నాయకులు ఐక్యంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి, పార్టీని కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, పెద్దవూర,తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శిలు దుబ్బా రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మలికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, కొండేటి సామంతు, సిఐటియు నాయకులు బొడ్డు లింగయ్య, గోలి లక్ష్మీనారాయణ, నక్క కోటయ్య, మీరావాలి, వింజమూరు పుల్లయ్య, మల్లయ్య, వెంకటమ్మ, బొజ్జ యేసు, వింజమూరి రామచంద్రయ్య, వెంకట రాములు, గోగుల సైదులు, కుంచెం శివ, సోర్పు నారాయణ, బోర్రయ్య, వెంకటమ్మ సైదమ్మలి తదితరులు పాల్గొన్నారు



# ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ



**మునుగోడు, ఆగస్టు, 06, (ప్రజాజ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ సందర్భంగా వనం లింగయ్యఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా కళాకారుల బృందాలతో గద్ద ర్ చేసిన సేవా కార్యక్రమాలు స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ చేసిన సేవలను మరవలేమని పాట రూపంలో పాడుతూ ధూమ్ దాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వనం లింగయ్య,రడం నర్సింగరావు, యాదయ్య, సైదులు, ఉపేందర్, నాగేష్, మరియు కళాకారు బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలబారిన పడకుండా ఉండాలి ఎస్ఐ డి.క్రాంతికుమార్



**నార్కట్ పల్లి ఆగస్టు 06 ప్రజా జ్యోతి ):**

స్థానిక పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం సైబర్ జాగృతి దివాస్ మరియు మిషన్ పరివర్తన కార్యక్రమాలలో భాగంగా నార్కట్పల్లి ఎస్సై దగ్గుల క్రాంతి కుమార్ , ఉమెన్ పోలీస్ ఆఫీసర్ అండ్ సైబర్ వారియర్ బానోత్ మంజుభాయ్, పోలీస్ స్టాఫ్ తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భద్రతా మరియు మాదకద్రవ్యా దుష్పాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు.

## ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

**భువనగిరి,ఆగస్ట్ 6 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణంలోని స్థానిక ఏకే ప్యాలెస్ లో,కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు మరియు భువనగిరి, ఎమ్మెల్యే కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు వస్తువుల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి జన్మదిన వేడుకల గుర్తుగా ఉప్పుతో, తయారు చేసిన బొమ్మ ను బహుకరించారు. ఈసందర్భంగా,వారు మాట్లా డుతూ రానున్న,రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్య కర్తలను కాపాడుకుం టానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ ఎండి మజర్,పిట్టల బాలరాజ్ యాదగిరి,గంగ శీను,ఈరపాక పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రభుత్వంకఠిన చర్యలు తీసుకోవాలి...!

**– డి వై ఎఫ్ ఐ నాయకులు రవినాయక్, మల్లం మహేష్**

**మిర్యాలగూడ, ఆగస్టు 06,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులు, యువత గంజాయికి, డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ లు కోరారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్)కమిటి అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తడకమళ్ళ లో ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గంజాయి, డ్రగ్స్ను నిర్మూలించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను నిషేదించాలని డిమాండ్ చేశారు. అనేక మంది విద్యార్థులు యువత గంజా యికి డ్రగ్స్కు బానిసలుగా మారి బంగారం లాంటి భవి ష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. యువత మత్తులోతేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యా లను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా, గంజాయి డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. నిరంతరం నిఘా పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసికట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందన్నారు. డీవైఎఫ్ ఐ నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు వ్యసానాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య నాయకులు జిల్లా నగేష్,పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ సొసైటీ తరఫున మృత కుటుంబానికి బియ్యం అందజేత

**మల్లేష్ కుటుంబానికి బియ్యం అందజేస్తున్న సొసైటీ సభ్యులు**



**అలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

ఆలేరు పట్టణానికి చెందిన జంగిటి మల్లేష్ తండ్రి జంగిటి ఓదాయ్య అనారోగ్య కారణంగా ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. బుధవారం మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీరామ్ సొసైటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొరుటూరు సిద్ధిలింగం, ఉపాధ్యక్షులు జూకంటి సిద్ధులు, కోశాధికారి దూడల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏలగల శివుడు, తదితరులు కొరుటూరి భాస్కర్, జూల శ్రీకాంత్, కటుకూరి బాలరాజు, జంగిలిపురం రవికుమార్, కొరుటూరు ప్రశాంత్, కుమార్, కొరుటూరి రాజు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**నిరంతరం ప్రజల కోసం తపించే గొప్ప మహనీయులు జయశంకర్,**

**చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన కమిషనర్ గురులింగం.**

నాగార్జున సాగర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు,మున్సిపల్ సిబ్బందితో కలిసి కమిషనర్ గురులింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, బుధవారం ఆచార్య జయశంకర్ 91వ జయంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ,కమిషనర్ జయశంకర్, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా ,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్,ఆయన ప్రజల కోసం నిరంతరం తపించిన మహెూన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ,మున్సిపల్ అధికారులు, యం మహేష్,కే సంధ్య,బాలాజీ,అర్చన, రవికుమార్, సైదా,శ్రీను,మల్లేష్,హరికాంత్, మల్లేష్, సురేష్, శ్రీనివాస్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేతల ఆర్థిక సహాయం

**ఆలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

మున్సిపల్ 6వ వార్డు క్రాంతి నగర్కు చెందిన దండుగుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా, బుధవారం యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా యాదగిరి కుటుంబ సభ్యులకు రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ రూ. 2500 సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఎ. ఎజాజ్, సీనియర్ నాయకులు కుళ్ళ నర్సింలు, వల్లేపు ఉప్పలయ్య, ఆలేటి పాండు, వల్లెపు కుమార్, వల్లెపు శ్రీను, వల్లెపు శంకర్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొక్కల పంపిణీ

**ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు**

**పాఠశాలల్లో మొక్కలు నాటుతున్న మున్సిపల్ సిబ్బంది**

**అలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచనలతో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా బుధవారం అలేరు పురపాలక సంఘ కార్యాలయం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల (బాలికలు)కు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ బి. జగన్ మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆలేరు బీజేపీ నాయకుల నివాళులు

**ఆలేరు, ఆగస్టు 6(ప్రజా జ్యోతి):**

బిజెపి సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రివర్యులు సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బుధవారం బీజేపీ ఆలేరు పట్టణ కార్యాలయంలో తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిన సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సుక్కరాజు, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వద్దేమాన్ నరేందర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**నిడమనూరు,ఆగస్టు 06,(ప్రజాజ్యోతి)**

:తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణకు జయశంకర్ సార్ చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ అస్తిత్వాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి చైతన్యవంతం చేసి ఉద్యమానికి ఊపిరిలూదిన జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## పిఆర్సితో పాటు పెండింగ్ లో ఉన్న డి ఏ లు విడుదల చేయాలి

## ఎస్ టి యు సభ్యత్వాల నమోదు ప్రారంభం



**కోదాడ టౌన్, ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్, అంబేద్కర్ కాలనీ మండల పరిధిలోని కాపుగల్లు, గుడిబండ, కూచిపూడి ప్రభుత్వ పాఠశాలలో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిఆర్సి నివేదికను తెప్పించుకొని 52 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలన్నారు. పదోన్నతులలో ఎటువంటి పొరపాటు జరగకుండా పారదర్శకంగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు చేపట్టడం పట్ల ఎస్ టి యు సంఘ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఎం వెంకటరమణ, జిల్లా నాయకులు బి రామచంద్ర రెడ్డి, సింగిరికొండ ఉపేందర్ , కీత సుధాకర్, మోతిలాల్ , బర్మావత్ హరి ప్రసాద్, మంద పుల్లయ్య, కోదాడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. చంద్రశేఖర్, తేరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన అనుచరులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్లో అమలుచేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన బీసీలను చిన్నచూపు చూస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని లింగయ్య,సహదేవ్ గౌడ్, పాలకూర వెంకటేశం గౌడ్, వంగాల అశోక్ గౌడ్, పల్చం సతీష్, కాసుల వెంకన్న, కొండూరు భాస్కర్, ఉలిపే మల్లేశం, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, కొండూరు సాయి, మైసొల్ల ప్రవీణ్,పల్సం బాలరాజు, మాద శంకర్ గౌడ్ ,మైసొల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**తుంగతుర్తి, ఆగస్టు 6, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి బార్ అసోసియేషన్



ఆధ్వర్యంలో బుధవారం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ పర్వీన్, కుమారస్వామి, రణధీర్ జిలకరచంద్రమౌళి, మల్లె పాక రవి కుమార్, సతీష్, వేణురాజ్,వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి

**కోదాడ టౌన్ ,ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి):**



కోదాడ ఇంటర్మీడియట్ చదివే సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండి స్నేహపూర్వకంగా మెలగాలని కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కాలేజ్ కు చెందిన గర్ల్ క్యాంపస్ లో బుధవారం జూనియర్ ఇంటర్ విద్యార్థులకు సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఫ్రెషర్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసి కొత్తగా కాలేజ్ లో ప్రవేశించే విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సీనియర్స్, జూనియర్స్ మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేందుకు ఫ్రెషర్ పార్టీ లు తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ(జీ వీ), పలువురు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# "రాజీవ్ యువవికాసం" వెంటనే అమలు చేయాలి

**- బిఆరెస్ పట్టణ కార్యదర్శి సీత శ్రావణ్ కుమార్**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని బిఆరెస్ పట్టణ కార్యదర్శి సీత శ్రావణ్ కుమార్ ప్రభుత్వని డిమాండ్ చేశారు. బుధవారం రోజున ప్రజాజ్యోతి పత్రికతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం



రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలిస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికే ఆ పథకంలో లక్షల్లో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుని రుణాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు.

# ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

**భువనగిరి,ఆగస్ట్ 6 (ప్రజాజ్యోతి)**



భువనగిరి,పట్టణంలోని స్థానిక ఏకే ప్యాలెస్ లో,కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు మరియు భువనగిరి, ఎమ్మెల్యే కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు వస్తువుల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి జన్మదిన వేడుకల గుర్తుగా ఉప్పుతో, తయారు చేసిన బొమ్మ ను బహుకరించారు. ఈసందర్భంగా,వారు మాట్లా డుతూ రానున్న,రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్య కర్తలను కాపాడుకుం టానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ ఎండి మజర్,పిట్టల బాలరాజ్ యాదగిరి,గంగ శీను,ఈరపాక నరసింహ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: డాక్టర్ లింగమూర్తి

**తుంగతుర్తి,ఆగస్టు 6, (ప్రజా జ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలోనీ రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వైద్య సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అందరికి ఆదర్శ ప్రాయుడని, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కలకోవగ్రామంలోఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**మునగాల ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):-**




మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో 2వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, పుట్టిన ప్రతి చిన్నారికి తల్లిపాలు అత్యంత ముఖ్యమని ,డబ్బా పాలకు బదులు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని ఏఎన్ఎం నాగమణి సూచించారు, బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న పోషకాలు శిశువులను ఆరోగ్యంగా దృఢంగా పెంచుతాయని తెలిపారు.

# పాలన గాలికొదిలి... గాలి మోటార్ల లో తిరుగుతున్న సీఎం...!

## రాష్ట్రంలో గాడి తప్పిన విద్యా ,సంక్షేమ రంగాలు...!!

### – ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు



**మిర్యాలగూడ, ఆగస్టు 06,(ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి, గాలి మోటార్లలో ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని దీంతో రాష్ట్రంలో విద్యా, సంక్షేమ రంగాలు గాడి తప్పాయన్నారు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 30 నుంచి ఆగస్టు 6 వరకు సంక్షేమ హాస్టళ్ళసంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలో 3,000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన నాగరాజు మాట్లాడుతూ గత 8 రోజులపాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎండల్లో ఎండుతూ, వానల్లో తడుచుకుంటూ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసిన జిల్లా కమిటీకి,యాత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోసం కాంగ్రెస్ రావాలని చెప్పి ఎన్నికల సమయంలో అనేక మాటలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా,సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూన్నారని ఆరోపించారు.ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంతభనాలు కట్టించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. అద్దె భవనాల్లో విద్యార్థులకు కనీస వసతులు కరువు అయ్యాయని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,సంక్షేమ హాస్టల్ లో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇప్పటివరకు రెండు జతల బట్టలు, దుప్పట్లు ఇవ్వకపోగా, కాస్మోటిక్ చార్జీలు, మెస్ ఛార్జీలు, విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు మరుగుదొడ్లు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యనుకొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం పది రూపాయలతో విద్యార్థులు రుచికరమైన భోజనం ఏ విధంగా పెడతారో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు,కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలను అభివృద్ధి చేయకుండా వందల కోట్లతో ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అనేక అవినీతి అక్రమాలకు కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం తాపత్రయపడుతున్నారు తప్ప విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి బలమైన విద్యార్థి సమరశీల పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్,కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పరశురాం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య,

కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, స్పందన, జగదీష్ జగన్ నాయక్, వీరన్న, సంపత్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**–మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**– పెండింగ్ బిల్లులు వేతనాలను వెంటనే విడుదల చేయాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న**

**నార్కట్ పల్లి, ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి ):**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ వెళ్లే కార్మికులను ముందస్తు అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు పిలుపు మేరకు చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండల కార్మికులను పోకుండా ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి రాకముందుకు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు 10000 రూపాయలు నిర్ణయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అడుగుతున్న కార్మికులపై పోలీసులతో ఉద్యమాలను అంచివేయాలని




చూస్తున్న ప్రభుత్వ ఆలోచన మానుకోవాలని అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని అన్నారు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో బిల్లులు వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చింత సంగీత,అండాలు, అరుణ జ్యోతి, దండు లక్ష్మమ్మ,మేడి లక్ష్మమ్మ, కలపెల్లి కలమ్మ,పట్ల వసంత,సంగీత కృష్ణమ్మ,అలివేలు, అండాలు లక్ష్మమ్మ, అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

## మట్టారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు యూనిఫారం మెటీరియల్ అందజేత

**పెన్పహాడ్ మండలం ఆగస్టు 6(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి స్వాతంత్ర సమరయోధుడు రిటైర్డ్ టీచర్ కీర్తిశేషులు బైరెడ్డి మట్టారెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలోని అందరూ విద్యార్థులకు పదిహేను వేల రూపాయలతో టై,బెల్ట్,ఐడి కార్డ్స్,షూస్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెన్ పహాడ్ మండల విద్యాధికారి నకిరేకంటి రవి, అన%శీ%తారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి పాల్గొన్నారు. మండల విద్యాధికారి రవి మాట్లాడుతూ ఆర్థిక సహకారం అందించిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రేవతిపరంధాములు, పాఠశాల చైర్మన్ మామిడి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య,మాజీ వార్డు మెంబర్ నాగార్జున,పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్,తహసీన్ మరియు అంగన్వాడీ టీచర్లు వసంత,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలలో సిపిఆర్ చికిత్సపై అవగాహన అవసరం

### – మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి



**భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 06 (ప్రజాజ్యోతి)**

నేటి ఆధునిక కాలంలో ప్రజల్లో సిపిఆర్ చికిత్సపై అవగాహన చాలా అవసరం అని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో బోధిధర్మ యోగా హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండెపోటు వస్తే రోగులకు అందించాల్సిన సిపిఆర్ చికిత్సపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి హాజరై సభ్యులకు సిపిఆర్ చికిత్స విధానం గుండెపోటు వస్తే మనిషికి చేయవలసిన ప్రాథమిక చికిత్స చిన్నపిల్లల్లో గుండెపోటు వస్తే ఏ విధంగా సిపిఆర్ చేస్తారో అనే విషయాలపై అవగాహన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతరం యోగ వ్యాయామం చేయడం ద్వారా గుండెపోటు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ డాక్టర్ సీత భాస్కర్, యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య, ఆరోగ్య కార్యకర్త లక్ష్మణబాబు, సంస్థ ఉపాధ్యక్షులు కొయ్యడ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శి రణం రాజశేఖర్, దోర్నాల బాలరత్నం, కోశాధికారి కొండమడుగు మల్లేష్, ప్రచార కార్యదర్శి సిరిమల్లె పరమేష్,, సంస్కృతిక కార్యదర్శి వనం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముక్తాపూర్ పాఠశాలలోని గదులు నీటి మయం

**భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 06 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ప్రభుత్వ పాఠశాలలోని గదులు నీటి మయం అయ్యాయి. అలాగే పాఠశాల ప్రాంగణంలో బురద కూడా పేరుకుపోయి చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వెంటనే పాఠశాల సిబ్బంది మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా పాఠశాలకు కమిషనర్,వర్క్ ఇన్స్పెక్టర్ సాయి ఇతర సిబ్బందితో వచ్చి పాఠశాలను సందర్శించి మరమ్మతుల పనులను వేగంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్పందించిన కమిషనర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతులు మధు బాబు కృతజ్ఞతలు తెలిపారు.



# ఈ నెల 13న ఆలేరులో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాసభ విజయవంతం చేయాలి

## ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరు

**ఆలేరు, ఆగస్ట్ 6(ప్రజా జ్యోతి):**



ఎన్నికల హామీలో భాగంగా దివ్యాంగులకు పింఛను పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న ఆలేరులో దివ్యాంగుల చేయూత పెన్షన్దారుల మహాసభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ను రూ.6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు సహా అన్ని రకాల చేయూత పెన్షన్లను రూ.4,000కు పెంచాలని డిమాండ్ చేస్తూ %వీ=ూా% ఆధ్వర్యంలో 13న నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలేరు నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి, వి హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు. జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి 2023 ఎన్నికల సమయంలో బహిరంగంగా పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి, వచ్చే నెల పెరిగిన పెన్షన్ తీసుకోండి అని చెప్పిన సీఎం పదవిలోకి వచ్చి ఇప్పటికే 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెన్షన్లు పెంచలేదు. ఇది వికలాంగులపై, చేయూత పెన్షన్ దారులపై ఘోరమైన మోసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు వికలాంగుల పెన్షన్ను ఇప్పటికే రూ.6,000కు పెంచి అమలు చేస్తున్నారని గుర్తు చేస్తూ, తెలంగాణ సీఎం మాత్రం హామీని నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్షాలూ ఈ అన్యాయంపై మౌనం వహిస్తున్నాయి అని విమర్శించారు. ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తెలంగాణ నలుమూల తిరుగుతూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న ఆయన, ఆలేరు సభలో చేయూత పెన్షన్ దారులకు మద్దతుగా శబ్దం చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ నాయకుడు కందుల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బా రామకృష్ణ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ధరణికోట నరసింహ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందెల శ్రీనివాస్ మాదిగ, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మండలాలనుండి హాజరైన నాయకులు సిద్దా రెడ్డి, లోడి ధనుంజయ్య గౌడ్, గుజ్జ అశోక్, బండ జహంగీర్, సింగారం రమేష్, సిలువేరు విజయ్, సందేపల్లి రామ్ నర్సయ్య మాదిగ, కంతి దిలీప్, కంతి శ్రీనివాస్, జెరిపోతుల కరుణాకర్, ఆకారపు లక్ష్మీ నారాయణ, ఆడేపు పాండు, అఖిల్, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకున్న గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు

## అభినందించిన ఎమ్మెల్యే బి ఎల్ అర్

**మిర్యాలగూడ, ఆగస్టు 06,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న లిటిల్ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటులో మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫైనల్ చేరుకొని విజయం సాధించి ట్రోఫీని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు వినియోగించుకొని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. టోర్నమెంటులో అద్భుతంగా ప్రదర్శన కనబరిచిన పాఠశాల విద్యార్థులు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ యోగిరామ్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సాయి కిరణ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, స్వామి, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, జానయ్య లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

**నాగారం ఆగస్టు 6 ప్రజా జ్యోతి.**

సిద్ధాంత కర్త తెలంగాణ ఉద్యమం స్ఫూర్తి ప్రదాత ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల ను బుధవారం నాగారం పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సి ఐ నాగేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి తెలంగాణ మలి దశ ఉద్యమానికి మార్గదర్శి తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని సిద్ధాంతాలను భవి తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ ఐలయ్య ఏ ఎస్ ఐ భగవాన్ హెడ్ కానిస్టేబుల్ వెంకన్న రైటర్ శేఖర్ కానిస్టేబుల్స్ నారాయణ రెడ్డి మహిళా కానిస్టేబుల్స్ లావణ్య సల్మా పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

**వలిగొండ ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ అహర్నిశలు తెలంగాణ కొరకు కృషి చేసిన వ్యక్తిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన తొలిదశ మలిదశ ఉద్యమంలో పాల్గొని ఎన్నో పోరాటాలు చేసి అవమానాలను భరించి తెలంగాణ సాధనకు మార్గదర్శకుడుగా ఉండి విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేసి ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి తెలంగాణను సాధించడానికి అనునిత్యం కృషిచేసి తెలంగాణను సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని ఆ దిశ గా అడుగులు వేసి తెలంగాణను సాధించడానికి కృషి చేసిన వ్యక్తులలో మొట్టమొదటి వ్యక్తిగా ఆయనను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, గౌరవ సలహాదారు కళ్లెం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కొండూరు సత్తయ్య, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్ ఎక్కలదేవి శ్రీనివాస్, శీలం ఇందిర, మండల మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గనికి రాబోయే యువ కిరీటం

## ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు



**భువనగిరి, ఆగస్ట్ (6 ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలో ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో భువనగిరి ఎమ్మెల్యే, కుమార్తె, యువ నాయకురాలు కుంభం. కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కీర్తి రెడ్డి కి శాలువాతో సన్మానించి వెంకటేశ్వర, స్వామి వారి ఫోటో అందజేయడం జరిగింది... వారికి ఎల్లప్పుడూ ఆ యొక్క భగవంతుని, ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు, జరుపుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి. మసూద్, యువ నాయకులు పోత్నక్, సన్నీ, కుక్కదువు సునీల్ ముదిరాజ్, వస్తువుల సాయికిరణ్, వరుణ్, వివేక్ గౌడ్, యశ్వంత్, సాయిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో రాఖీ పండుగ వేడుకలు

**హుజూర్ నగర్ ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)**



పట్టణానికి చెందిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థినీలు వినూత్న ఆలోచనతో ముందస్తు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలే స్వయంగా తయారుచేసిన తిరంగి రాఖీ లని తయారుచేసి, వాటిని బుధవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ,బ్యాంకు అధికారులకు ప్రజా సేవలో పాల్గొనే ఇతర వ్యక్తులందరికీ రాఖీలు కట్టి ముందస్తు రాఖీ పండుగ శుభాకాంక్షలు, తెలియజేశారు. కార్యక్రమంలో హుజూర్ నగర్ సిఐ చరమందరాజు గ్రీన్ వుడ్ , కృష్ణవేణి సంస్థల విద్యాసంస్థల చైర్మన్ సరిత మర్రెడ్డి, పాఠశాల అధ్యాపకులు,, విద్యార్థినీలు పలువురు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**మునగాల ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):-**



మునగాల మండలకేంద్రంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ, ఈకార్యక్రమంలో అంకంటి అప్పయ్య రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎంబి దేవదానం, రిటైర్డ్ ఎంఈఓ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజల్లో చైతన్యానికే పోలీసు భరోసా -సీఐ రజిత రెడ్డి



**అనంతగిరి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో బొజ్జగూడెం తండా గ్రామంలో అనంతగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి మరియు అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ హాజరై గ్రామప్రజలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించి పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలి, సమస్యలు సృష్టి%శీ%చవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమం నందు ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సి ఐ రజిత రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా ఈరోజు ఈ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేర్వాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పాశం సత్తి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**నార్కెట్ పల్లి, ఆగష్టు 06 (ప్రజా జ్యోతి ):**

నకిరేకల్ నొయోజకవర్గం బి ఆర్ స్ నాయకులు పాశం సత్తిరెడ్డి పుట్టినరోజున సందర్భంగా నిరుపేదల ఆకలి నిలయం అయిన మనం స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో 342 రోజున ,నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు బిక్షాటన చేసేవారికి 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.గత 12 సంవత్సరాలుగా జనం మధ్యన ఉండి ప్రజాసమస్యలను తెలుసుకునే వ్యక్తి ఏడవెల్లి వాస్తవ్యులు సత్తి రెడ్డి తను మాట్లాడుతూ ఈ సంస్థ ను ఎన్నో రోజులగా చూస్తున్న ప్రతిరోజు 100మందికి ఉచిత భోజనంని అందించటం చాలా గోప్ప విషయం, భగవంతుని రూపం ఎంతో నీష్ట నిబద్దత కలిగినవ్యక్తి ధైద నాగరాజు. ఈ సంస్థ కు నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు. నా పుట్టినరోజు ఇక్కడ ఇంత మంది నిరుపేదల ఆకలిలో జరుపుకోవడం చాలా సంతోషకరంగామైన విషయం ఇది అని తెలిపారు.కార్యక్రమంలో రూపాని సాయి బాబా, జానీ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సేవకు మించిన భాగ్యమేదీ లేదంటూ....! అన్నార్తుల ఆకలి తీర్చి... దుస్తులు పంపిణీ చేసిన జి జె ఆర్ యువసేన సభ్యులు

**మిర్యాలగూడ, ఆగస్టు 06,(ప్రజాజ్యోతి):**

మానవ సేవకు మించిన మహాభాగ్యం ఏదీ లేదంటూ... తమ నాయకుడు, సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్ఫూర్తితో సందర్భం ఏదైనా సేవా కార్యక్రమాలతో ప్రత్యేకతను చాటుకుంటున్నారు బి ఎల్ ఆర్ బ్రదర్స్, జి జె ఆర్ యువసేన సభ్యులు. పట్టణంలోని 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ ఆధ్వర్యంలో జి జే ఆర్ యువసేన సభ్యులు నిరాశ్రయులు, నిరుపేదలకు భోజనాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ పుట్టినరోజు తదితర శుభ కార్యక్రమాల సందర్భంగా వేలాది రూపాయలు వెచ్చించి హంగామా చేసుకునే





పరిస్థితుల నుండి ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్ఫూర్తితో సందర్భం ఏదైనా పేద ప్రజలకు సేవ చేయటం కోసం వెచ్చించటం అభినందనీయమన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకులు ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన గోదాల జానకి రామ్ రెడ్డి దంపతులు నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దేప సైదిరెడ్డి, శ్రీనివాస్ రాథోడ్, చినరాజు, శంకర్,నవీన్, అరుణ్,అభిరామ్,కృష్ణా నాయక్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ లిఫ్టులు ఏర్పాటు చేయాల్సిందే

**చర్లగూడెం ప్రాజెక్ట్ తో పాటు లిఫ్ట్ ఏర్పాటు చేయాలి**

**త్వరలోనే ప్రజలు రైతులు తో కలిసి ఉద్యమం నిర్మిస్తాం**

**సిపిఎం నేతల స్పష్టీకరణ**



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 06, (ప్రజాజ్యోతి): చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణంతో పాటే రాచకొండ లిఫ్టులను ఏర్పాటు చేసి సంస్థ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలని సిపిఎం పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా సంఘాలు పార్టీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా నాయకుడు తుమ్మల నర్సిరెడ్డి అధ్యక్షుడు జరిగిన సమావేశంలో పాల్గొన్న సిపిఎం నేతలు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని తెలిపారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు ఫ్లోరింగ్ నీటితోనే ప్రజలు సహవాసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో వ్యవసాయ రంగం కుంటుపడి ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కేవలం వర్షాలపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రాజెక్టులను నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణంతో పాటే రాచకొండ లిఫ్టులను ఏర్పాటు చేస్తూ పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేదంటే సంస్థానానికి చౌటుప్పల్ మండలాలు సాగునీటికి నోచుకోవని వివరించారు. సమావేశంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్య దర్శివర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసాచారి, రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకుడు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, రైతు సంఘం నాయకులు దొంతగోని పెద్దలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్ట రాములు, చింతకాయల నరసింహ, ఐత రాజు గాలయ్య, రైతు సంఘం నాయకులు బద్దుల వెంకటేశం, బొమ్మగాని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలకు త్రీ మెన్ కమిటీ క్లీన్ చిట్

**కక్ష సాధింపు చర్యలతో ఆరోపణలు**



**కోదాడ టౌన్ ,ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి):**

గత 15 సంవత్సరాలుగా పలువురు తన వ్యాపార విద్యాసంస్థలను అబాసు పాలు చేస్తూ తనను తన కుటుంబ సభ్యులను మానసిక హింసకు గురి చేస్తూ, హత్యాయత్నానికి ప్రయత్నించారని పారిశ్రామికవేత్త, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం కిట్స్ కళాశాలలో విలేకరులసమావేశంలో మాట్లాడుతూ 2006లో కళాశాల నిర్వహణకు తప్పుడు అనుమతులు తెచ్చిన గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్ లు ఇప్పుడు తనపై తప్పుడు దృవపత్రాలతో కళాశాల అనుమతి తెచ్చానని తమ కళాశాలను అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఏఐసీటీఈ కి తప్పును సరిదిద్ది వాస్తవ దృపత్రాలను సమర్పించాన ని అయినప్పటికీ తనపై వ్యక్తిగతంగా కక్ష సాధిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో వారు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులలో ఆర్థిక సాయం అందించే విషయాన్ని గుర్తు చేశారు.. ఏఐసిటీఈ, జేఎన్టీయూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా, ఈ అంశాలపై నిజనిర్ధారణ చేయుటకు ఏఐసిటిఈ ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని దాని ఎదుట ఇరువురు అభిప్రాయాలను, సంబంధిత పత్రాలను సమర్పించగా సదరు కమిటీ క్లీన్ చీట్ ఇస్తూ, వారు కావాలని కళాశాల పై ఆరోపణలు చేస్తున్నట్టు ఇచ్చిన నివేదికను విలేకరులకు చూపించారు. హైకోర్టులో సైతం తనకు సానుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. తనపై వ్యక్తిగత ఆర్థిక ఆరోపణలు చేస్తున్న గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్, వెంపటి వెంకటేశ్వరరావు లు తమ వద్ద ఉన్న ఆధారాలతో నిజాయితీగల మధ్యవర్తుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకునేందుకు గురు, శుక్రవారం లో కోదాడలోని తన మిల్లు ఆవరణలో కుటుంబ సమేతంగా సిద్ధంగా ఉన్నానని విలేకరులకు స్పష్టీకరించారు. గురువారం వెంపటి వెంకటేశ్వరరావు సంబంధిత వ్యాపారాలకు సంబంధించిన గతంలో పెద్దమనుషులుగా వ్యవహరించిన వారితో, శుక్రవారం రమణారెడ్డి సంబంధిత సంస్థలకు సంబంధించి గతంలో పెద్దమనుషుల గా వ్యవహరించిన వారితో రావాలన్నారు.

## ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి: టీపీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ వేణుదర్ రెడ్డి



**మల్లేపల్లి, ఆగస్టు 6,(ప్రజాజ్యోతి):**

కొండమల్లెపల్లి మండలం గౌరికుంట తండాలో వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ వేణుదర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వేణుదర్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు నాయక్, బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ , మాజీ వార్డ్ సభ్యులు కృష్ణా నాయక్,మాజీ సర్పంచ్ రమావత్ దీప్ల నాయక్,రమావత్ రమేష్,రమావత్ గిరి,రమావత్,శివ మొయిన్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి టెక్నాలజీ కేంద్రంగా హైదరాబాద్ : జయేష్ రంజన్

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ను కలిసిన స్వతంత్ర సినీ దర్శకుడు జయ భరత్ రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి )**

హైదరాబాద్ ప్రపంచస్థాయి టెక్నాలజీ కేంద్రంగా ఎదగడమే కాకుండా స్థానిక ఆవిష్కర్తలకు కూడా అద్భుత వేదికగా మారిందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. "హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చిన ప్రయాణం %–% కృత్రిమ మేధస్సు (ఏఐ) పాత్ర" అనే అంశంపై స్వతంత్ర సినీ దర్శకుడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణానికి చెందిన దోనూరు జయభరత్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తో చర్చించారు. టి–హబ్‌లో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్‌లో స్టార్టప్‌లు, టెక్నాలజీ రంగం, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యాపారాలు ఎలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి అనే విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ, " ఏఐ ద్వారా ఆరోగ్యం, పాలన, సృజనాత్మక రంగాల వరకు విస్తరించే అభివృద్ధి సాధించాలనేది మా లక్ష్యం" అన్నారు. సినీ దర్శకుడు జయభరత్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ ఒక టెక్ సిటీ మాత్రమే కాదు, సాంస్కృతికంగా కూడా సృజనాత్మకతతో నిండి ఉన్న నగరం. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆ అంశాన్ని ప్రపంచానికి చూపించాలనుకుంటున్నాం" అన్నారు. ఈ చర్చ నగరాన్ని ప్రపంచస్థాయి ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో విధానకర్తలు, సృజనాత్మక రంగాల మధ్య భాగస్వామ్యానికి నాంది పలికింది.



## డెంగ్యూ, మలేరియాపై అవగాహన



**చింతలపాలెం ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) :**

దొండపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆంధ్ర లైలా అగ్రికల్చర్ కాలేజి విద్యార్థులు డెంగ్యూ, మలేరియా పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా దోమల వల్ల వ్యాపించే ప్రాణాంతక వ్యాధులని, వీటి లక్షణాలు ఒకే విధంగా కనిపించినా చికిత్స వేర్వేరుగా ఉంటుందన్నారు. డెంగ్యూ లక్షణాల్లో అధిక జ్వరం, శరీర నొప్పులు, దద్దుర్లు, వాంతులు ఉంటాయని, ఇది పగటిపూట యాక్టివ్‌గా ఉండే ఏడిస్ ఈజిప్టి దోమ వల్ల వస్తుందని తెలిపారు. మలేరియా అనాఫిలిస్ దోమ కాటు వల్ల వస్తుందని, అధిక జ్వరం, వణుకు, వికారం వంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీటిని తొలగించడం, దోమల నుంచి రక్షణ చర్యలు తీసుకోవడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి, మండల ఏఈఓ దుర్గాభవాని, ఉపాధ్యాయులు షేక్ మస్తాన్, అశోక్ రెడ్డి, అబ్దుల్ నజీర్, రషీద్, శ్రీనివాస్, షేక్ జాన్ బి బేగం పాల్గొన్నారు. ఆంధ్ర లైలా అగ్రికల్చర్ కాలేజి విద్యార్థులు పద్మావతి, సుస్మిత, నేహ ప్రియాంక, శరణ్య, హారిక, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,మత్తు పదార్థాల అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు: ఎస్సై రమేష్



**మల్లేపల్లి,ఆగస్టు 6, (ప్రజా జ్యోతి):**

మల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాగర్ రాష్ట్ర రహదారిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై అనుమానంగా వస్తున్న ద్విచక్రవాహనాలను, లారీలను టాటా ఏసీలను, ఆపి క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు చేయడం జరిగింది. ఎవరైనా , మత్తు పదార్థాలు రవాణా చేస్తే డయల్ 100కి చేసి సమాచారం అందించాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన అక్రమ రవాణా జరగకుండా పగడ్బందీగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## నకిలీ తాళం చెవిలు ఉపయోగిస్తూ మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు



**నార్కట్ పల్లి, ఆగస్టు 6( ప్రజా జ్యోతి ):**

నకిలీ తాళం చెవిలు ఉపయోగిస్తూ మోటార్ బైక్ ల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అరెస్ట్ చెసినట్లు డిఎస్పీ కే. శివరాంరెడి బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. చెరువుగట్టు , నార్కట్ పల్లి లో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చెరువుగట్టు నార్కట్పల్లిలో జరిగే దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టి కేసులు చే చెల్లించడం పాటు ఏడు కేసుల్లో సుమారు పదహారు లక్షల విలువగల 12 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టిపల్లి శ్రీకాంత్, మట్టిపల్లి వెంకన్న ,మట్టిపల్లి అనిల్ లను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు డిఎస్పీ శివరామిరెడ్డి తెలిపారు. వీరిపైన చిట్యాల , సూర్యాపేట, చీవ్వెంల, గుంటూరు, పిడుగురాళ్ల లో పలు కేసులు నమోదు అవ్వడం జరిగిందని కేసు చేదించిన నార్కట్పల్లి సీఐ కె నాగరాజు మరియు నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ డి. క్రాంతికుమార్ పోలిస్ సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగిందని డిఎస్పి శివరాంరెడ్డి తెలిపారు.

## నులిపురుగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### -మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్



**హుజూర్ నగర్ ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి)**

ఈనెల ఆగస్టు 11న జరుగు నులిపురుగుల దినోత్సవం జయప్రదం చేయాలని మండల వైద్యాధికారి వేణుగోపాల్ నాయక్ అన్నారు. బుదవారం పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం నందు అంగన్వాడి సిబ్బందికి పాఠశాల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు 19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులు పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారు. నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను ఒకటి నుండి రెండు సంవత్సరాలలోపు వారికి అరమాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర మింగించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాస్ మండలంలోని ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

